# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# క్రీస్తుతో కొలిమిలో

## మూడవ త్రిమాసం



**జూలై, ఆగష్టు, సెప్టెంబరు - 2022**

గ్రంథకర్త :

**గావిన్ ఆంథోని**

అనువాదం :

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక

1. గొఱ్ఱెల కాపరి యొక్క వేదన ............................................................. జూన్ 25-జూలై 1

2. ఎదురయ్యే వేదనలు ............................................................................ జూలై 2-8

3. పక్షిని బంధించుటకు పంజరము ...........................................................జూలై 9-15

4. కంసాలి యొక్క ముఖమును చూడగలుగుట .......................................... జూలై 16-22

5. తీవ్రమైన వేడిమి ................................................................................. జూలై 23-29

6. బలముగా పోరాడుట ................................................................ జూలై 30-ఆగష్టు 5

7. శాశ్వతమైన నిరీక్షణ ..............................................................................ఆగష్టు 6-12

8. అదృశ్యుడైన వానిని చూచుట........................................................... ఆగష్టు 13-19

9. స్తుతియాగము చేసే జీవితం .................................................................ఆగష్టు 20-26

10. కొలిమిలో సాత్వికము కలిగియుండుట ...........................ఆగష్టు 27-సెప్టెంబరు 2

11. కొలిమిలో వేచియుండుట ............................................................ సెప్టెంబరు 3-9

12. మొలకెత్తే విత్తనమువలె మరణించుట ........................................సెప్టెంబరు 10-16

13. శ్రమ కొలిమిలో క్రీస్తు ............................................................సెప్టెంబరు 17-23

సంపాదక వర్గము


| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **క్లిఫర్డు ఆర్.గోల్డు స్టెయిన్** |
| సహాయ సంపాదకుడు | : | **సొరయ హుమయూని** |
| సహ సంపాదకుడు | : | **షారోన్ థామస్ క్రూస్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టినన్** |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | **ట్రిసి యావెగ్** |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | **డ్వెయిన్ ఎస్ మాండ్** |


పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.


సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఏ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

**ఫోన్ : 040-23200079, 23201832**

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్ధన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్ధన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్ధన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్ధన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్ధన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్ధము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్ధనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్ధగంటలో పాఠమును బోధించి, ప్రార్ధనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ........................................................ పాస్టరు ..............................................

# ఉపోద్ఘాతం : సిలువ వేయబడిన సృష్టికర్త

"కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు" (యోహాను 1:3). సమస్తము యేసు మూలముగా కలిగెను. అయినప్పటికి "యేసు కన్నీళ్ళు విడిచెను" అని పరిశుద్ధ లేఖనము తెలియజేయుచున్నది. (యోహాను 11:35) సృష్టికర్త దుఃఖించుటయా? అంతమాత్రమే కాకుండా అతడు (యేసు) "అతడు తృణీకరింపబడినవాడును ఆయెను. మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనా క్రాంతుడుగాను, వ్యాధిననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతిమి" (యెష 53:3). ఒకసారి ఆయన "నా దేవా నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని బిగ్గరగా కేకవేసెను" (మత్తయి 27:46).

ఈ విషయాలు ఎట్లు సంభవిస్తాయి? యేసు మన సృష్టికర్త మాత్రమే కాదు. ఆయన మన విమోచకుడు మరియు మనలను రక్షించు నిమిత్తము, ఆయన నరునిగా, మానవ స్వభావమును ధరించుకొని ఈ లోకములో జన్మించెను గనుక, ఆయనకు చెందని విషయాల కొరకు శ్రమలను ఎదుర్కొని చివరికి రోమా సంప్రదాయములకు చెందిన ఒక సిలువ మీద మరణపర్యంతము వ్రేలాడదీయబడెను.

ఆవిధముగా మనము ఎవరి యుందైతే బ్రదుకుచున్నామో, చలించుచున్నామో మరియు ఉనికి కలిగియున్నామో (అపొ.కా.17:28) ఆ సృష్టికర్త మనము ఎన్నడు శ్రమపడనంత విధముగా ఆయన స్వీకరించిన మానవ స్వభావములో శ్రమపడియున్నాడు. సిలువపై మనము పొందవలసిన శిక్షను ఆయన భరించెను.

"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను సహించెను. అయినను మొత్తబడినవానిగాను, శ్రమనొందినవాని గాను మనమతనిని ఎంచితిమి" (యెషయా 53:4). ఈ విశ్వచరిత్రలో అదొక విస్మయముతో కూడిన చర్యయైయున్నది.

ఈ నేపథ్యంలో (సిలువ వేయబడిన దేవుడు మనముందే పైకెత్తబడిన) రాబోవు కొన్ని నెలల పాటు సిలువ వేయబడిన సృష్టికర్తను గూర్చి అగోచరమైన అనేక విషయాలను క్రైస్తవులుగా మనము ఎదుర్కొనబోయే శ్రమల ద్వారా గ్రహించుటకు మన అధ్యయనము ద్వారా ప్రయత్నము చేయబోవుచున్నాము. "క్లిష్టమైన విషయాలన్నింటిని గూర్చి మనకు సమాధానములు లభిస్తాయని అనుకొనుట లేదు గాని ఎవరి జీవితములను క్రీస్తుకు సమర్పిస్తారో వారికి ఎదురయ్యే అనుభవముల వెనుక దేవుని ప్రేమ" (1యోహాను 4:8) ఉన్నదనే మర్మమును బాధాకరమైన సంఘటనల ద్వారా గ్రహించగలుగుతాము.

ఈ త్రిమాసములో మనము చేసే అధ్యయనము ద్వారా దేవుని వాక్యము ప్రకారము ఇతర విశ్వాసులు వారికి ఎదురైన నిరాశ, నిస్పృహలను, మోసములను, బలత్కారములను ఏవిధముగా ఎదుర్కొన్నారో మరియు వాటి నుండి ఏమి నేర్చుకున్నారో అనే విషయాలతో పాటు అవి మనకు ఏమి బోధిస్తున్నాయనే విషయమును తెలుసుకొనబోవుచున్నాము. సిలువ నేపథ్యములో చూచినపుడు, మనము మన క్రైస్తవ అనుభవములో పొందిన శ్రమలను, మన సృష్టికర్త, మన విమోచకుడైన యేసుక్రీస్తు పొందిన శ్రమలతో పోల్చి చూచినపుడు అవి ఏమాత్రము ఆయన పొందిన శ్రమలకు సాటిరావు.

మన దేవుడు శ్రమలను అనుభవించిన దేవుడు. నిజానికి ఒక క్రైస్తవుడే కాని ఆల్బర్టు కామస్ అనే గ్రంథకర్త సిలువ యొద్ద దేవుడు ఎదుర్కొనిన శ్రమలను గూర్చి ఈ విధముగా వర్ణించాడు. ఆ రాత్రి సమయములో గొల్గొతాపై మానవచరిత్రలో ఒక అసాధారణమైన సంఘటన చోటు చేసుకున్నది. “అక్కడ దైవత్వమునకు సహజముగా ఉన్న ఆధిక్యతలు విడిచి పెట్టబడినవి మరియు మరణ సంబంధమైన వేదన, నిరాశలను చివరి బొట్టు వరకు పానము చేయబడెను” ది రిబెల్ (న్యూయార్కు : వింటేజ్ ఇంటర్నేషనల్ 1991)

“మొద్దు బారిన మన మనస్సుతో సిలువ వేదనను మనము గ్రహించలేకపోవచ్చును గాని పాపము ప్రవేశించినప్పటి నుండి అది దేవుని యొక్క హృధయమునకు గాయమును చేయుచునే యున్నది” –విద్య, పుట 263.

ఈ లోకములో పాపమున్నను, దేవుడు మంచివాడే అనే విధముగా మన పాఠాలు వెల్లడిచేయుట కాదు గాని, శ్రమలన్నవి తప్పని పరిస్థితులలో ఎదురవుతాయి కాబట్టి వాటిని ఏవిధముగా ఎదుర్కొవాలనే ప్రయత్నమే ఈ పాఠాలు చేయుచున్నవి. అనగా మనకు శ్రమలు, వేదనలు ఎదురైనపుడు దేవుడు మనలను విడిచిపెట్టినందున అవి మనకు సంభవిస్తున్నవని కాదు గాని, ఆయన మనతో పాటు వేదన చెందాడనే విషయాన్ని గ్రహించబోవుచున్నాము. అయితే ఇక్కడ యేసు మనకనుగ్రహించే నిరీక్షణతో పాటు మన జీవితానికి ఒక గమ్యము ఒక భావమున్నదనే విషయాన్ని ఈ పాఠములు మనకు విశదీకరించనైయున్నవి.

“దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము” (రోమా 8:28). దేవుడు సమస్త సృష్టిని చేసియున్నను ఆయన అన్ని శ్రమలను కూడా ఎదుర్కొన్నాడు.

ఈ త్రిమాసము యొక్క సబ్బాతుబడి పాఠములను రచించిన గ్రంథకర్తగా విన్ ఆంథోని ఒక మిషనెరి బాలుడుగా శ్రీలంకలో పెరిగాడు. ఆయన ఇంగ్లండులో ఒక సంఘ పాదిరిగా పనిచేసి, తరువాత ఐస్‌లాండ్‌కు కాన్ఫరెన్సు అధ్యక్షుడుగా పనిచేశాడు. ఆ సమయములో ఈ పాఠములను వ్రాసాడు.